## గ్రామ గ్రామాన సేవాలాల్ ఆలయాలు ఉండాలి



సేవాలాల్ ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సేవాలాల్ సేన జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు సంజూనాయక్

కులకచర్ల, ఫిబ్రవరి 14 : గ్రామ గ్రామాన సేవాలాల్ ఆలయాలు ఉండాలని సేవాలాల్ సేన జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు సంజూనాయక్ అన్నారు. కులకచర్ల మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామ పంచాయతీ చాకల్‌పల్లితండాలో బుధవారం సేవాలాల్ ఆలయ నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బంజార ప్రజల ఆరాధ్యదైవమైన శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్‌కు ప్రతి గ్రామంలో గుడి ఉండాలన్నారు. ఇందుకోసం బంజార నాయకులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు అజయ్‌నాయక్, దాస్యనాయక్‌తండా మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్, గ్రామ నాయకులు నన్సావత్ మోహన్, వడిత్య గోపాల్, రవీందర్, బానావత్ ప్రవీణ్, నార్య, ధన్‌సింగ్, పాత్లావత్ గోబ్రియా, రాములు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

### జడ్పీ సీఈవోగా సుధీర్

వికారాబాద్, ఫిబ్రవరి 14 : వికారాబాద్ జిల్లా పరిషత్ సీఈవోగా పని చేసిన జానకీరెడ్డి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో సుధీర్ బుధవారం జడ్పీ కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. అలాగే జిల్లా డిప్యూటీ సీఈవోగా విధులు నిర్వహించిన సుభాషిణి బదిలీపై వెళ్లడంతో ఆమె స్థానంలో డిప్యూటీ సీఈవోగా వసంత పదవీ బాధ్యతలు చేపట్టారు. పదవీ బాధ్యతలు చేపట్టిన వారికి కార్యాలయ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

### పరిగి మున్సిపల్ కమిషనర్‌గా వెంకటయ్య

పరిగి, ఫిబ్రవరి 14: పరిగి మున్సిపల్ కమిషనర్‌గా వెంకటయ్య నియమితులయ్యారు. ఆయన నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తుండగా పరిగికి బదిలీ అయ్యారు. పరిగి మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న శ్రీనివాసన్ కొల్లాపూర్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీపై వెళ్లారు.

### కొడంగల్ మున్సిపల్ కమిషనర్‌గా బలరాం నాయక్

కొడంగల్, ఫిబ్రవరి 14: కొడంగల్ మున్సిపల్ కమిషనర్‌గా బలరాం నాయక్ బుధవారం పదవీబాధ్యతలు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించిన ప్రవీణ్‌కుమార్ రంగారెడ్డి జిల్లా నార్సింగ్‌కు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో మక్తల్‌లో మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించిన బలరాం నాయక్ బదిలీపై కొడంగల్ మున్సిపల్‌కు వచ్చారు.

### పరిగి ఎంపీడీవోగా ప్రభాకర్‌రెడ్డి

పరిగి, ఫిబ్రవరి 14: పరిగి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కె.ప్రభాకర్‌రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆయన యాదగిరిగుట్ట నుంచి పరిగికి బదిలీపై వచ్చారు. పరిగి ఎంపీడీవోగా పని చేస్తున్న శేషగిరిశర్మ నల్గొండ జిల్లాకు బదిలీపై వెళ్లారు.

### బషీరాబాద్ ఎంపీడీవోగా రాఘవులు

బషీరాబాద్, ఫిబ్రవరి 14 : బషీరాబాద్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా రాఘవులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రంగారెడ్డి జిల్లా మలుగు మండలంలో ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న రాఘవులును ఎన్నికల ప్రక్రియలో భాగంగా బషీరాబాద్ మండలానికి బదిలీ చేసింది.

### పెద్దేముల్ ఎంపీడీవోగా హరీశ్‌కుమార్

పెద్దేముల్, ఫిబ్రవరి 14 : పెద్దేముల్ ఎంపీడీవోగా హరీశ్‌కుమార్ పదవీ బాధ్యతలు చేపట్టారు. మంగళవారం జడ్పీ కార్యాలయంలో రిపోర్టు చేసి బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇప్పటివరకు పనిచేసిన ఎంపీడీవో లక్ష్మప్ప సిద్దిపేట జిల్లాకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో హరీశ్‌కుమార్ ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

### కులకచర్ల ఎంపీడీవోగా రామకృష్ణ నాయక్

కులకచర్ల, ఫిబ్రవరి 14: కులకచర్ల నూతన ఎంపీడీవోగా కె రామకృష్ణ నాయక్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తూ బదిలీల్లో భాగంగా ఇక్కడకు వచ్చారు. కులకచర్ల ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న నాగవేణి యాదాద్రి భువనగిరి జిల్లాకు వెళ్లారు.

### వికారాబాద్ డీఎస్పీగా అంజయ్య

వికారాబాద్, ఫిబ్రవరి 14 : వికారాబాద్ డీఎస్పీగా అంజయ్యను నియమిస్తూ డీపీపీ ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో సీసీఎస్ ఏసీపీగా పని చేస్తున్న అంజయ్యను వికారాబాద్ డీఎస్పీగా నియమించారు. ఇక్కడ డీఎస్పీగా పని చేసిన నర్సింహులును డీజీపీ ఆఫీసులో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.

### ధారూరు ఎంపీడీవోగా నర్సింహులు

ధారూరు, ఫిబ్రవరి 14 : ధారూరు ఎంపీడీవోగా నర్సింహులు బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. నర్సింహులు గతంలో మహేశ్వరం ఎంపీడీవోగా పనిచేశారు. అక్కడి నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు.

### వికారాబాద్ ఎంపీడీవోగా వినయ్‌కుమార్

వికారాబాద్, ఫిబ్రవరి 14 : వికారాబాద్ ఎంపీడీవోగా వినయ్‌కుమార్ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు ఇక్కడ పని చేసిన సత్తయ్య సంగారెడ్డి జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో వినయ్‌కుమార్ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోను కార్యాలయ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## భూతగాదాలపై పోలీసులకు ఫిర్యాదు

దోమ, ఫిబ్రవరి 14: మండల పరిధిలోని మోత్కూర్‌లో ఓ భూమికి సంబంధించి కొందరు బెదిరిస్తుండడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మోత్కూర్ గ్రామంలో గోద దస్తమ్మకు సర్వే నంబర్ 33లో ఎకరా 24 గుంటల భూమి ఉంది. అందులో 17 ఏండ్లుగా కాస్తు చేస్తూ.. బోరు ఇల్లు సైరం నిర్మించుకొని వ్యవసాయం చేస్తున్నది. ఇటీవల ఇదే గ్రామానికి చెందిన గోద రాములమ్మ, సాయిలమ్మలకు చెందిన భూమిని వికారాబాద్‌కు చెందిన సద్దాం కొనుగోలు చేశాడు. బుధవారం సద్దాం అనే వ్యక్తి 33 సర్వే నంబర్‌లో మా భూమి ఉం దని, మేము రౌడీలం అంటూ కొంత మంది వ్యక్తులతో దస్తమ్మను, వారి కుటుంబ సభ్యులను బెదిరించారు. విషయం తెలుసుకున్న గ్రా మస్తులు అక్కడకు వెళ్లి అడగగా వారిని కూడా ఖాతరు చేయలేదు. దీంతో వారు 100కు డయల్ చేయగా పోలీసులు వచ్చి బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తులను పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ విషయ మై ఎస్సై రవిగౌడ్‌ను వివరణ కోరగా ఫిర్యాదు చేసింది వాస్తవమే అన్నారు. విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# నిర్లక్ష్యంతోనే రోడ్డు ప్రమాదాలు




ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ కరుణసాగర్‌రెడ్డి

పరిగి టౌన్, ఫిబ్రవరి 14 : వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్‌రూల్స్‌ను పాటించాలని డీఎస్పీ కరుణసాగర్‌రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక బస్టాండు ఆవరణలో ట్రాఫిక్ రూల్స్‌పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా యువతే ప్రాణాలను కోల్పోతున్నారని ఇందుకు కారణం ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడమే అన్నారు. హెల్మెట్ ధరించాలని, వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలన్నారు. మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్, ఎస్సై సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులు, ఫ్రీ కరెంటు ఎప్పుడిస్తరు

### మండల సమావేశంలో సమస్యల ప్రస్తావన




మిషన్ భగీరథ పథకంపై వివరిస్తున్న ఏఈ రాఘవేందర్

బొంరాస్‌పేట, ఫిబ్రవరి 14: కొత్త రేషన్ కార్డులు, గృహ వినియోగదారులకు ఫ్రీ కరెంటు సరఫరాను ఎప్పటి నుంచి అమలు చేస్తారని బుధవారం ఎంపీపీ హేమీబాయి అధ్యక్షతన నిర్వహించిన బొంరాస్‌పేట మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు అధికారులను ప్రశ్నించారు. చాలా మందికి రేషన్ కార్డులు లేక ఇబ్బందులు పడుతున్నారని రేషన్ కార్డులు ఇవ్వాలని తుంకిమెట్ల, చౌదర్‌పల్లి ఎంపీటీసీ సభ్యులు తిరుపతయ్య, నారాయణరెడ్డి అధికారులను ప్రశ్నించారు. ఉచిత విద్యుత్ సరఫరా ఎప్పటి నుంచి అమలు చేస్తారని సభ్యులు ప్రశ్నించగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలో 200 యూనిట్ల లోపు కరెంటు వినియోగించే వారి వివరాలు సేకరిస్తున్నామని ట్రాన్స్‌కో అధికారులు తెలిపారు. వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేకాధికారులు చర్యలు తీసుకోవాలని, మార్చి నుంచి మిషన్ భగీరథ నీటి సరఫరా రోజు విడిచి రోజు సరఫరా చేసే అవకాశం ఉన్నందున గ్రామాల్లో అందుబాటులో ఉన్న బోర్లను బాగు చేసుకోవాలని మిషన్ భగీరథ ఏఈ రాఘవేందర్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండలానికి ఉపాధిహామీ పథకంలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 7.20 కోట్లు మంజూరయ్యాయని, మంజూరైన పనులను ఫిబ్రవరి 15వ తేదీలోగా ప్రారంభించాలని ఎంపీడీవో శ్రీదేవి ప్రత్యేకాధికారులకు సూచించారు. కొడంగల్ నియోజకవర్గంలో సాగు, తాగునీరు అందించడానికి సీఎం రేవంత్‌రెడ్డి నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేశారని, దీనిద్వారా కొడంగల్ నియోజకవర్గంలోని 58 చెరువులను నింపుకునే అవకాశం కలుగుతుందని నీటిపారుదల శాఖ డీఈ కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న టీచర్, ఆయా పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని సంబంధిత అధికారి తెలిపారు. సమావేశానికి ముందు ఇటీవల మృతిచెందిన ఎంపీవో పాండు, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ మహ్మద్ షరీఫ్, అటెండర్ హేమలత, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ కుర్మయ్యల మృతికి సంతాప సూచకంగా సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ శ్రావణ్‌గౌడ్, బొంరాస్‌పేట, దుద్యాల తహసీల్దార్లు రవికుమార్, దానయ్య, మండల పరిషత్ సూపరింటెండెంట్ వెంకన్‌గౌడ్, ఆయా శాఖల అధికారులు, ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ధ్యానంతో మానసిక ప్రశాంతత



బొంరాస్‌పేట: మెట్లకుంటలో ధ్యానంపై అవగాహన కల్పిస్తున్న శైలజ

పరిగి, ఫిబ్రవరి 14 : ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా ఆంజనేయరెడ్డి, ధ్యాన ప్రచారకర్త గుండం శోభితలు పేర్కొన్నారు. బుధవారం పరిగి మండలం రాంరెడ్డిపల్లి, గడిసింగాపూర్ గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో వారు మాట్లాడుతూ ప్రతిరోజు ఒక గంటసేపు సమయం కేటాయించి శ్వాస మీద ధ్యాస పెట్టి ధ్యానం చేయాలని సూచించారు. ధ్యానంతో మానసిక రుగ్మతలు దూరం కావడంతోపాటు ఆరోగ్యం వస్తుందన్నారు. నిత్యజీవితంలో ధ్యానం సంతోషంగా, ఉత్సాహంగా, ఆరోగ్యంగా ఉండడానికి ఉపకరిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు నవీన్, బాలకృష్ణారెడ్డి, గుండం శైలజ, శ్రీనివాస్, బాబు పాల్గొన్నారు.

**బొంరాస్‌పేట:** నిత్య జీవితంలో ధ్యానం చేయడం ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలని, ధ్యానం జీవితంలో మనిషికి ఎంతో అవసరమని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ధ్యాన ప్రచారకర్తలు బంగ్లా ఆంజనేయరెడ్డి, గుండం శైలజ అన్నారు. బుధవారం మండలంలోని మెట్లకుంట, తుంకిమెట్ల గ్రామాల్లో వారు ధ్యానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధ్యానం చేయడం వల్ల తలనొప్పి నుంచి క్యాన్సర్ వరకు పలు రోగాలను నయం చేసుకోవచ్చని అన్నారు. ప్రమాదకరమైన గుండె జబ్బులు, కిడ్నీ సంబంధిత, బీపీ, షుగర్ వ్యాధులను కూడా నయం చేసుకోవచ్చని అన్నారు. ధ్యానం చేయడం వల్ల అనేక లాభాలు ఉంటాయని, శరీరంలో ప్రస్తుతం ఉన్న రోగాలను తగ్గించుకోవడంతో పాటు భవిష్యత్తులో వ్యాధులు రాకుండా ఉండడానికి ధ్యానం ఉపకరిస్తుందని శైలజ, ఆంజనేయరెడ్డి అన్నారు. పిల్లలకు విద్యార్థి దశలోనే ధ్యానం చేయించడం తల్లిదండ్రులు ఒక బాధ్యతగా తీసుకుని రాబోయే వ్యాధుల నుంచి కాపాడుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో పిరమిడ్ మాస్టర్లు నవీన్, బాలకృష్ణారెడ్డి, శోభిత చెన్నయ్య, బాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ఉత్సవాలు



ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి, ఫిబ్రవరి 14: పరిగి మండలం సయ్యద్‌పల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన హనుమాన్ దేవాలయంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో భాగంగా బుధవారం జరిగిన ప్రత్యేక పూజల్లో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎంపీపీ కరణం అరవిందరావు, మున్సిపల్ చైర్మన్ అశోక్, నాయకుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయు లు, గ్రామ మాజీ సర్పంచ్ వెంకట్‌రామకృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వెంకట య్య, రామస్వామి, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ భాస్కర్, పీఏసీఎస్ డైరెక్టర్ హన్మంత్‌రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యసాధన కోసం కృషి చేయాలి



వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, గ్రామస్తులు

కులకచర్ల, ఫిబ్రవరి 14: విద్యార్థులు లక్ష్య సాధన కోసం కృషిచేయాలని కులకచర్ల కేజీబీవీ పాఠశాల ఎస్‌వో దేవి అన్నారు. గురువారం కులకచర్ల మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు తాము ఎంచుకున్న గమ్యానికి చేరుకోవాలంటే లక్ష్యసాధన ముఖ్యమని తెలిపారు. 10వ తరగతిలో మంచి మార్కులతో పాఠశాలకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, పేరు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల గురించి సవివరంగా వివరించారు.

## కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలి



సమ్మె కరపత్రాలను విడుదల చేస్తున్న కార్మిక సంఘం నాయకులు

దోమ,ఫి బ్రవరి 14: దేశవ్యాప్తంగా ఈ నెల 16న జరిగే సమ్మె, బంద్‌ను జయప్రదం చేయాలని కార్మిక సంఘం అధ్యక్షుడు సత్యయ్య, కార్యదర్శి రఘురాం కోరారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో సమ్మెకు సంబంధించిన కరపత్రాలను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నదని విమర్శించారు. స్వామినాథన్ కమిటీ సిఫారసులను కేంద్రం అమలు చేయకుండా తుంగలో తొక్కి రైతులకు అన్యాయం చేస్తున్న సర్కార్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శేఖర్, సీహెచ్ సత్యయ్య, అంజీరావణ్, శ్యాం, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాల సేకరణ పూర్తిచేయాలి



స్థలాల సేకరణ వివరాలను పరిశీలిస్తున్న ఆర్డీవో శ్రీనివాసరావు

కొడంగల్, ఫిబ్రవరి 14 : కొడంగల్ నియోజకవర్గానికి ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులను చేపట్టేందుకు స్థలాల సేకరణ వేగవంతంగా పూర్తి చేయాలని ఆర్డీవో శ్రీనివాస రావు సూచించారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయ్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ సురేశ్‌లతో ఆర్డీవో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాల వివరాలు, అభివృద్ధి పనుల నిర్వహణకు అనువుగా ఉన్న స్థలాలను గుర్తించాలని సూచించారు. ఆయా గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలను పరిశీలించి గుర్తించినట్లు తెలిపారు.

## అంధత్వ నివారణకు విటమిన్ ఏ ద్రావణం పంపిణీ



విద్యార్థులకు విటమిన్ ఏ ద్రావణం తాగిస్తున్న సీహెచ్‌వో

బొంరాస్‌పేట, ఫిబ్రవరి 14 : పిల్లలో అంధత్వ నివారణ, కంటి జబ్బులు రాకుండా విటమిన్ ఏ ద్రావణం పంపిణీ చేస్తున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీహెచ్‌వో శివరాజ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆయన విటమిన్ ఏ ద్రావణం తాగించారు. ఈ సందర్భంగా శివరాజ్ మాట్లాడుతూ పిల్లలో అంధత్వాన్ని నివారించడానికి ఏటా వైద్య ఆరోగ్య శాఖ విటమిన్ ఏ ద్రావణం పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలకు ఈ ద్రావణాన్ని తప్పక తాగించాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో వైద్య ఆరోగ్య సిబ్బంది పిల్లలకు విటమిన్ ఏ ద్రావణాన్ని పంపిణీ చేస్తున్నారు.

### నేడు పీఎం విశ్వకర్మ పథకంపై అవగాహన

వికారాబాద్, ఫిబ్రవరి 14 : పీఎం విశ్వకర్మ పథకంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వినయ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై ఈ నెల 15న ఉదయం 10 గంటలకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకర్లు పాల్గొననున్న ఈ సదస్సులో కుమ్మరులు, విశ్వబ్రాహ్మణులు, స్వర్ణకారులు, శిల్పులు, కమ్మరులు సంప్రదాయ చేతివృత్తుల వారు, హస్త కళాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

కులకచర్ల, ఫిబ్రవరి 14 : ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని టీపీస్‌యూటీఎఫ్ చౌడాపూర్ మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఉద్యోగ ఉపాధ్యాయులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీపీఎస్ రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేస్తామని, 370 జీవోను రద్దు చేస్తామని హామీలు ఇచ్చారన్నారు.ఈ హామీలపై ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి బదిలీలు చేపట్టాలన్నారు.

### పెండింగ్ చలాన్ల చెల్లింపునకు నేడు ఆఖరు

ధారూరు, ఫిబ్రవరి 14 : పెండింగ్ వాహన చలాన్లపై తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన రాయితీ గురువారంతో ముగియనున్నదని సీఐ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశం మళ్లీ రాకపోవచ్చని తెలిపారు. వాహనదారులు పెండింగ్ చలాన్లను వెంటనే గురువారంలోగా క్లియర్ చేయాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



**కులకచర్ల:** కులకచర్ల మండల కేంద్రంలోని అం గన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో కులకచర్ల ఎంపీటీసీ ఆనందం, డీసీసీ అధ్యక్షుడు భీంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాత నేరస్తులు సత్ప్రవర్తనతో నడుచుకోవాలి



పాత నేరస్తులు, రౌడీ షీటర్లతో మాట్లాడుతున్న సీఐ అశోక్ గౌడ్, ఎస్సై గిరి

పెద్దేముల్, ఫిబ్రవరి 14 : పాత నేరస్తులు, రౌడీ షీటర్లు సమాజంలో సత్ప్రవర్తనతో నడుచుకోవాలని తాండూరు రూరల్ సీఐ అశోక్ గౌడ్ అన్నారు. బుధవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్సై గిరి ఆధ్వర్యంలో మండలానికి చెందిన పాత నేరస్తులు, రౌడీ షీటర్లతో సమావేశమై పలు సూచనలు చేశారు. అంతకుముందు పోలీసు స్టేషన్‌ను, పరిసరాలను పరిశీలించి సిబ్బందితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల ఎన్నికల దృష్ట్యా పాత నేరస్తులు, రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో ఉండాలని, ఎలాంటి కేసుల్లో ప్రమేయం లేకుండా చూసుకోవాలన్నారు. మీ కదలికలపై పోలీసుల నిఘా ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



నరేశ్ (ఫైల్)

ధారూరు, ఫిబ్రవరి 14 : అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ధారూరు పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. బుధవారం ధారూరు పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు.. మండల పరిధిలోని మోమిన్‌కలాన్ గ్రామానికి చెందిన చాకలి నరేశ్ (35) వ్యవసాయం పనులు చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. నరేశ్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రస్తుతం భార్య గర్భవతి గా ఉండడంతో ఆమె ఆరోగ్య రీత్యా తల్లిగారి ఇంటికి వారం క్రితం వెళ్లింది. ఉదయం 10గంటల సమయంలో పలువురు గ్రామస్తులు నరేశ్ భార్యకు ఫోన్ చేసి మీ భర్త పొలంలో కరిగెట చేస్తూ బోర్లా పడి మృతి చెందాడని సమాచారం ఇచ్చారు. దీంతో ఆమె ఘటనా స్థలానికి చేరుకున్నారు. భర్త నరేశ్ మృతిపై అనుమానం ఉందని, విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆమె ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ధారూరు పోలీసులు తెలిపారు.

### హనుమాన్ దేవాలయ మహోత్సవం

ధారూరు, ఫిబ్రవరి 14: ధారూరు మండల పరిధిలోని తరిగోపుల గ్రామంలో నూతన హనుమాన్ దేవాలయం మహోత్సవ కార్య క్రమంలో భాగంగా రెండవ రోజు బుధ వా రం శాంతి పాఠము ఆవాహిత దేవతా పూజ మహోస్నపనం, శయ్యాదివాసం, పర్యాయ హోమంలు, మూలమంత్ర హోమంలు, మంగళహారతి, దంపతుల యజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు

### రేపు రథ సప్తమి వేడుకలు

కొడంగల్, ఫిబ్రవరి 14: పట్టణంలోని మహాలక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 16న రథసప్తమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ అర్చకులు, ధర్మకర్తలు తెలిపారు. తిరుమల తిరుపతిలో నిర్వహించేలా ఇక్కడ వేడుకలను వైభవంగా నిర్వహిస్తామన్నారు. శుక్రవారం స్వామి వారు ఉద యం 8 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు సప్త వాహనాలపై ఒక్కో సమయంలో తీరొక్క అలంకరణతో కొలువుదీరి భక్తులను దర్శనమిస్తారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

### శివస్వాములకు అన్నదానం

కులకచర్ల, ఫిబ్రవరి 14 : మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో శివస్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కులకచర్ల గ్రామానికి చెందిన గణేశ్ అయ్యప్పస్వామి భక్తుడు శివస్వాములకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కులకచర్ల అయ్యప్పస్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు పట్లోళ్ల వెంకట్‌రాంరెడ్డి, అయ్యప్పస్వామి భక్తులు అంగడి ఈశ్వరయ్య, సతీశ్‌కుమార్, చందు, బాలయ్యగౌడ్, శివకుమార్‌గౌడ్, మల్లికార్జున సేవా సమితి అధ్యక్షుడు మోత్కూరు చెన్నయ్య, ఐలగారి కృష్ణయ్య, కిందిగేరి శివ, గురుస్వాములు ఏదుల సంతోశ్‌గౌడ్, నీరటి కర్ణయ్య, పర్సపురం వెంకట్‌రాములు, అయ్యప్పసేవా సమితి సభ్యులు, మైత్రీ యువజన సంఘం సభ్యులు, చాపలగూడెం శివస్వాములు పాల్గొన్నారు.

### సీఐని కలిసిన మైనార్టీ నేతలు

వికారాబాద్, ఫిబ్రవరి 14 : వికారాబాద్ పట్టణ సీఐ నాగరాజును బుధవారం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ సెక్రటరీ మహమ్మద్ ముస్తాక్ మర్యాదపూర్వకంగా కలిశారు. జోగిపేటలో సీఐగా విధులు నిర్వహించి బదిలీపై వికారాబాద్‌కు వచ్చిన సీఐ నాగ రాజుకు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్ర మంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ హాషం, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఎస్ కె అజీజ్ అహ్మద్, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ నదీం, కాంగ్రెస్ మైనారిటీ సెల్ కార్యదర్శి మహమ్మద్ ఇసాఖ్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి, తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962